# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,** **విజయవాడ,**
గౌరవ ముఖ్యమంత్రి, **తేది : 18 డిశంబరు, 2022.**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం,** ఆఫీసు కార్యదర్శి

**విషయం : ఆంధ్ర జాతీయ విద్యాపరిషత్ ఆధ్వర్యంలో నడపబడుతున్న విద్యా సంస్థలను రాష్ట్ర ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని నడపాలని, సంస్థలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ...**

**ఆర్యా!**

బ్రిటిష్ విద్యావిధానానికి వ్యతిరేకంగా జాతీయ విద్యా విధానాన్ని అమలుపరచాలని ప్రజల నుండి సేకరించిన విరాళాలతో 300 ఎకరాల భూమిని సేకరించి ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్‌ను మచిలీపట్నంలో 1910లో స్థాపించారు. నాటి నుండి జాతీయోద్యమానికి, తదనంతరం విద్యా రంగానికి విశిష్ట సేవలనందించింది సంస్థ. మహాత్మా గాంధీ, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి వారు ఈ కళాశాలను పలుమార్లు సందర్శించారు. పింగళి వెంకయ్య, విశ్వనాథ సత్యనారాయణ వంటి ప్రముఖులు ఈ కళాశాలలో విద్యా బోధన చేశారు. ప్రపంచ స్థాయి క్యాన్సర్ వైద్యులు నూరి దత్తాత్రేయుడు వంటి వారు ఈ కళాశాలలోనే చదువుకున్నారు. జాతీయ పతాకాన్ని, రాష్ట్రానికి రాజముద్రను అందించిన చరిత్ర ఈ విద్యా సంస్థది.

సంస్థ స్థాపన సమయంలోనే వ్యవస్థాపకులు వంశానుక్రమణ వారసత్వపు హక్కు ఎవరికీ ఇవ్వలేదని స్పష్టంగా రిజిస్టర్ చేశారు. కాగా వ్యవస్థాపకులలో ఒకరైన కోపల్లె హనుమంతరావు పేరు పెట్టుకున్న ఒక వ్యక్తి (సర్కిల్ ఇన్‌స్పెక్టర్) అక్రమ మార్గంలో వ్యవస్థాపక కుటుంబసభ్యునిగా చేరాడు. ప్రైవేటుగా అభివృద్ధి చేసే పేరుతో సంస్థకు సంబంధించిన భూములను, ఆస్తులపై అజమాయిషీ చేస్తూ స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. దేవాదాయ శాఖలోని కొందరు ఇతని అవినీతికి సహకరిస్తున్నారని తెలుస్తున్నది. ఈ పరిస్థితుల్లో సంస్థ భవిష్యత్తుపై విద్యా పరిషత్ నిర్వాహకులు, సంస్థ శ్రేయోభిలాషులు, విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సంస్థలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ చేయాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. చారిత్రాత్మక విశిష్టత ఉన్న ఈ విద్యా సంస్థను ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని విద్యా సేవలను కొనసాగించాలని కోరుతున్నాను. వ్యవస్థాపకుల లక్ష్యాలకు, సమాజ శ్రేయస్సుకు అనుగుణంగా విద్యా బోధన జరిగేటట్లు, ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి